**ప్రీతమ్ సింగ్**

**వర్సెస్**

**ది స్టేట్**

1950

మే 5

**[సయ్యద్ ఫజల్ అలీ, పతంజలి శాస్త్రి, మెహర్ చంద్ మహాజన్, ముఖర్జియా మరియు దాస్, న్యాయమూర్తులు]**

భారత రాజ్యాంగం, అధికరణ 136 (1)– అప్పీలు కు ప్రత్యేక అనుమతి– అప్పీల్ కు అనుమతి మంజూరు కు – మార్గదర్శక సూత్రాలు – స్వభావం — ఆఖరి విచారణ.

అసాధారణ మరియు ప్రత్యేక పరి స్థితులు వుండి గణనీయయిన మరియు తీవ్ర అన్యాయం జరిగినదని మరియు అప్పీలు దారితీసే నిర్ణయము సమీక్షకు బలమైన పూర్తి కారణాలు ఉన్నాయని చూపించితే తప్ప , భారత రాజ్యాంగములోని 136 (1) అధికరణం క్రింద సర్వోన్నత న్యాయస్థానము అప్పీలు చేయుటకు ప్రత్యేక అనుమతి ఇవ్వజాలదు.

ఒకసారి అప్పీల్‌ను ప్రత్యేక అనుమతితో స్వీకరించిన పిదప , మొత్తం కేసు విస్తృతమై, వున్నత న్యాయస్థానంలో అప్పీలుదారు తను లేవనెత్తగలిగిన అన్ని అంశముల పైన లేవనెత్తుటకు స్వేచ్ఛ కలదని , హైకోర్టులు తీసుకున్న అన్నీ పాయింట్లు లేవనెట్టవచ్చన్నది సరియైనది కాదు. కేవలం ప్రత్యేక అ ప్పీలు అనుమతించడానికి ప్రాధమికముగా తెల్పిన అంశములు కడపటి విచారణలో లేవనెత్తగల అంశములు మాత్రమే తెలపవలసి వున్నది.

ఇబ్రహీం v. రెక్స్ ([1914] ఏ సి 615) సూచింపబడినది.

తూర్పు పంజాబ్‌లోని హైకోర్టు ఆఫ్ జ్యుడికేచర్ నుండి వచ్చిన అప్పీల్: క్రిమినల్ అప్పీల్ నం. 11/1950.

ఫిరోజ్‌పూర్ సెషన్స్ జడ్జి అప్పీలుదారుపై హత్యా నేరం అభియోగంపై విధించిన మరణశిక్షను సిమ్లాలోని తూర్పు పంజాబ్ ప్రావిన్స్ వున్నత న్యాయస్థానం ( గౌరవ న్యాయమూర్తులు ఫాల్షా మరియు

సోనీ) శిక్షను ఖరారు చేయడంపై అప్పీలు 367/1949 న ది 1949 నవంబర్ 23, 1949 నాటి తీర్పు మరియు ఉత్తర్వుపై ప్రత్యేకమైన అనుమతితో రాబడిన అప్పీలు.

జై గోపాల్ సేథి (హే జె ఉమ్రిగర్, అతనితో) అప్పీలుదారు తరపున.

బసంత్ కిషన్ ఖన్నా , ఈస్ట్ పంజాబ్ అద్వకేట్ –జనరల్ (యెస్ .ఎం. సిక్రి, అతనితో పాటు) రెస్పాండెంటు తరపున.

1950 మే 5. గౌరవ న్యాయమూర్తి ఫజల్ అలీ చే న్యాయస్థానం వెలువరించబడిన తీర్పు:-

ఫిరోజ్‌పూర్ సెషన్స్ జడ్జి , అప్పీలుదారు బూటా సింగ్ అను వ్యక్తిని హత్య చేశాడు అనే అభియోగంపై విధించిన మరణశిక్షను , సిమ్లాలోని తూర్పు పంజాబ్ ప్రావిన్స్ వున్నత న్యాయస్థానం ఖరారు చేయగా వచ్చిన అప్పీలు ఇది. విచారణ జడ్జి మరియు హైకోర్టు రెండునూ హత్యాభియోగము రూఢీగా జరిగినది అని భావించిన ప్రాసిక్యూషన్ కేసు వివరాలు క్లుప్తముగా ఈ క్రింది విధంగా పేర్కొనవచ్చు.

చనిపోయిన బూటా సింగ్ సుమారు 10 లేదా 12 సంవత్సరాల క్రితం గ్రామంలోకి తీసుకువచ్చిన కాకర్రా చమర్ భార్య పున్నిపై ప్రీతమ్ సింగ్ తేదీ 28.12.1948 న అసభ్యకరమైన వ్యాఖ్యలు చేశాడు. ఈ సంఘటన గురించి తెలుసుకున్న బూటా సింగ్ , ప్రీతమ్ సింగ్‌తో మాట్లాడాడు , కానీ అతని వైఖరి రాజీపడదని గుర్తించి, విషయాన్ని నివేదించడానికి పోలీసు స్టేషన్‌కు వెళ్లమని కాకర్రాకు సలహా ఇచ్చాడు. మరుసటి రోజు, కాకర్రా పోలీస్ స్టేషన్‌కు వెళుతుండగా , ఈ కేసులో మొదటి ప్రాసిక్యూషన్ సాక్షి అయిన మల్ సింగ్, ప్రీతమ్ సింగ్ క్షమాపణలు చెప్పాడని, ఈ విషయం కొనసాగించకూడదని చెప్పి అతన్ని వెనక్కి తీసుకువచ్చాడు. డిసెంబర్ 30వ తేదీ సాయంత్రం 5 గంటలకు , బూటా సింగ్ తన ఇంటి నుండి బయటకు వచ్చినప్పుడు, ప్రీతమ్ సింగ్ 12-బోర్ కలిగిన డబుల్ బారల్ [రెండు గొట్టాల నుండి తుపాకీ గుండు విడుదల కాగల] తుపాకీతో వచ్చి అతని కడుపుపై కాల్చాడు. బూటా సింగ్ కొద్దిసేపటి తర్వాత మరణించాడు. సంఘటన జరిగిన కొద్దిసేపటికే , పంజాబ్ సింగ్ మరియు నల్ సింగ్ సంఘటనను చూసిన ఇద్దరూ, సంఘటన జరిగిన ప్రదేశానికి 13 మైళ్ల దూరంలో ఉన్న అబోహర్‌లోని పోలీస్ స్టేషన్‌కు వెళ్లి హత్యకు సంబంధించి ప్రథమ సమాచార నివేదికను సమర్పించారు. ఈ నివేదికలో, పంజాబ్ సింగ్

ఇప్పటికే పేర్కొన్న విషయాలతో పాటు తుపాకీ తో కాల్చినప్పుడు ప్రీతమ్ సింగ్ తాగి ఉన్నాడని మరియు తాగిన అతని తమ్ముడు హకీమ్ సింగ్ కూడా అతనికి కొంచెం దూరంలో నిలబడి "చంపండి , పట్టించుకోకండి" అని అరుస్తున్నాడని కూడా చెప్పాడు. అయితే ఇతర సాక్షులు ఎవరూ పంజాబ్ సింగ్ , హకీమ్ సింగ్‌కు ఆపాదించిన అంశంపై అప్పీలుదారు మరియు హకీమ్ సింగ్ లు త్రాగిన స్థితిలో వున్నారు అన్న పంజాబ్ సింగ్ ఆపాదనకు మద్దతు ఇవ్వలేదు. అందువలన కేసు యొక్క సమగ్ర దర్యాప్తు తర్వాత పోలీసులు అప్పీలుదారు పైననే అభియోగ పత్రం [ charge sheet ] పంపారు. అప్పీలుదారు మాత్రమే ఫిరోజ్‌పూర్‌లోని సెషన్స్ జడ్జి ముందు విచారణను ఎదుర్కొ నడమైనది. సెషన్స్ జడ్జి , ప్రాసిక్యూషన్ సాక్షులను విచారించిన తర్వాత , వీరిలో ఐదుగురు ప్రత్యక్ష సాక్షులు , పంజాబ్ సింగ్ , అతని సోదరుడు మిట్టా సింగ్ , మల్ సింగ్ , నిక్కా సింగ్ ( మాల్ సింగ్ తమ్ముడు) , మరియు మృతుడి తల్లి పూలన్ , విచారణకు హాజరైన 4 మంది [ assessors ] మదింపుదారులతో ఏకీభవిస్తూ , ప్రాసిక్యూషన్ సాక్షులు అందించిన వాంగ్మూల వివరణ గణనీయంగా నిజమని నిర్ధారణకు రావడమైనది. తన నిర్ణ యానికి మద్దతుగా, అతను తన సహేతుక నిర్ణయాలతో పాటు ఈ క్రింది వాస్తవాలను ప్రస్తావించారు:-

(1) పోలీసు స్టేషన్‌లో ప్రథమ సమాచార నివేదిక ఎటువంటి ఆలస్యం లేకుండా దాఖలు చేయబడింది,

(2) ప్రత్యక్ష సాక్షులుగా చెప్పబడుచున్న కనీసం నలుగురి సాక్షుల పేర్లు ప్రథమ సమాచార నివేదికలో ప్రస్తావించబడ్డాయి, మరియు ( 3) ముద్దాయి నిర్దోషి అయితే , హత్య కేసులో ముద్దాయిని అక్రమముగా ఇరికించేందుకు ప్రాసిక్యూషన్ సాక్షులు ఎందుకు కుట్ర పన్నారనేదానికి తగిన కారణం ఏమి గోచరించుట లేదు. అప్పీల్‌పై ఉన్నత న్యాయస్థానం సెషన్స్ జడ్జితో ఏకీభవించింది మరియు ఉన్నత న్యాయస్థానం తీర్పును వెలువరించిన న్యాయమూర్తి తన తీర్పు ముగింపు భాగంలో ఈ క్రింది విధంగా గమనించారు:-" అప్పీలుదారుకు వ్యతిరేకంగా ఉన్న కేసు సహేతుకమైన సందేహానికి తావు లేకుండా రుజువు చేయబడిందని విశ్వసించిన సెషన్స్ జడ్జి నిర్దారణ సరైనదేననే నిర్ధారణకు నా సమస్త విషయ పరిగణనలో నిర్దారించుకొన్నాను."

అప్పీలుదారు ఈ కోర్టుకు అప్పీల్ చేయడానికి ప్రత్యేక అనుమతిని పొం ది పిదప అతని తరఫు న్యాయవాది మాన్యశ్రీ సేథీ , అప్పీల్‌కు మద్దతుగా , దిగువ కోర్టుల ద్వారా వచ్చిన తీర్పు సరికాదని చూపడానికి మాకు చాలా విస్తృతమైన వాదనలు వినిపించారు. ప్రత్యక్ష సాక్షులుగా చెప్పబడుతున్న వారు

ఒకరికొకరు మరియు మృతుని తోను పరస్పర సన్నిహిత్యం కలిగినవారని , వారు మరియు ముద్దాయి రెండు పరస్పర విరుద్ధమైన వైరి వర్గాలకు చెందినవారని , ఈ సాక్షులు తాము నేరం చూసిన ప్రదేశంలో వారు వున్న ప్రదేశాన్ని వారి నుండి ఇతర సాక్షులు వున్న ప్రదేశాన్ని దర్యాప్తు అ ధికారి నేరస్తల పటం తయారు చేయునపుడు , వారు విచారణ కో ర్టులో తెలియచేసిన స్థితికి పరిపరి విధములు విరుద్దముగా వున్నాయి అని ఈ కేసును సెషన్స్ కోర్ట్ కు వొప్పగించు మెజిస్ట్రేట్ గారి ముందు చెప్పిన వివరణలకు భిన్నముగా వున్నందున సదరు సాక్షులను వాస్తవం తెలియ చేస్తున్న సాక్షులుగా క్రింది కోర్ట్ లు సరిగా రూఢీ పరుచుకోలేదని వాదించిరి. మాన్యశ్రీ సేథీ ముందుకు తెచ్చిన మరో సిద్దాంతం ఏమి అనగా క్రింది రెండు కోర్టులూ ప్రాధమిక ఆధారాలు [ *prima facie* ] లేవని సహేతుక విషయాలు పరిగణనలోకి తీసుకోలేకుండుట సహేతుకం కాదు , మరియు నేరం నిశరాత్రి జరిగి వుండాలి , బహుశః ఆగంతకుని గుర్తించడానికి ప్రత్యక్ష సాక్షులు లేకపోవచ్చని , శతృత్వం కా రణంగా ముద్దాయిని తప్పుగా ఇరికించారని వాదించిరి.

అప్పీలుదారు తరఫు న్యాయవాది వాదించిన ఈ వాదనలన్నింటికీ స్పష్టమైన సమాధానం ఏమిటంటే, ఈ కోర్టు ఒక సాధారణ క్రిమినల్ అప్పీల్ కోర్టు కాదని , మరియు సాధారణంగా చెప్పాలంటే , వాస్తవాలను తిరిగి తెరవడానికి అనుమతించదు అని , ప్రత్యేకించి క్రింది రెండు కోర్టులూ వాటికి సంబంధించి ఒకే నిర్ణయానికి వచ్చారని, సవాల్ చేయబడిన అంశములు సాక్షుల యొక్క విశ్వసనీయతపై ఆధారపడినపుడు, విచారణ సమయములో వారిని చూడడానికి , వినడానికి విచారణ న్యాయస్థానానికి అట్టి ప్రయోజనం ఉండి ఉ న్నది. ప్రస్తుత ఈ కేసులోని ప్రాసిక్యూషన్ కథనం నమ్మశక్యం కానిది లేదా అసంభవం అయినదియునూ కాదు , మృతుని తల్లితో సహా కనీసం 5 మంది సాక్షుల మద్దతు ఉంది మరియు వారి సాక్ష్యం లో, చిన్నపాటి పొరపాట్లు ఉన్నప్పటికీ, 4 మదింపుదారుల [ assessors ] ను మరియు క్రింది రెండు కోర్టులను ఆకట్టుకు న్నందున, దాని విశ్వసనీయతను అంచనా వేయడంలో , కేసు యొక్క కొన్ని విస్తృత లక్షణాలకు తగిన బలమును చేకూర్చి వాటి ప్రకారం, కుట్ర లేదా కల్పితం వాదనలను త్రోసిపుచ్చేదిగా వున్నది. ఈ పరిస్థితులలో , మనల్ని మనం నిజ నిర్దారణకు మూడవ న్యాయస్థానంగా ఏర్పరచుకొని, సాక్ష్యాలను తిరిగి బేరీజు వేసి, తర్వాత కేసు విచారణ చేసిన న్యాయమూర్తి, హైకోర్టు ఇచ్చిన ముగింపుకు బదులు వేరే నిర్ణయాలకు వస్తే , అట్టి స్తితి అన్ని సూత్రాలనూ , పూర్వస్తితులను వ్యతిరేకించినట్లు కాగలదు.

ఈ అప్పీల్‌ను వాదిస్తూ , శ్రీ. సేథీ , ఒకసారి ప్రత్యేక అనుమతి ద్వారా అప్పీల్‌ను స్వీకరించిన తర్వాత, ఇది పూర్తి విస్తృతమైన కేసు అని , అప్పీలుదారు ఉన్నత న్యాయస్థానంలోనూ , విచారణ న్యాయస్థానంలోనూ రాబడిన వాస్తవ నిర్ధారణలన్నిటినీ వాదించడానికి మరియు ప్రతి అంశాన్ని లేవనెత్తడానికి ఇందులో స్వేచ్ఛ ఉందని భావించారు. ఈ భావన, మా అభిప్రాయం ప్రకారం , పూర్తిగా అసమంజసమైనది. ఈ వాదనలో ఉన్న దురభిప్రాయం కొత్తది కానందున , దానిని నివృత్తి చేసేందుకు ఇంగ్లండ్‌లోని ప్రివీ కౌన్సిల్, ఇబ్రహీం వర్సెస్ రెక్స్ ([1914] A.C. 615) కేసులో వాడిన మాటల్లో:-

"........ క్రిమినల్ అప్పీళ్ళు , అప్పీలు స్వీకరించడానికి దరఖాస్తులనూ బోర్డు ఒకే ప్రాతిపదికన భావించినది. అదే ప్రాతిపదికన: రీల్స్ కేస్ ; ఎక్స్-పార్టీ డీమింగ్. అప్పీల్ భూమికలు అప్పీలుకే సరిపోవని, తత్విరుద్ధంగా అప్పీలుకు అనుమతించినా, అప్పీలు ఆమోదించడానికి తగిన ఆధారములు లేని కారణాన అప్పీల్ కొట్టివేయవలసియున్నా, బోర్డు అప్పీలుకు అనుమతించదు."

ప్రివీ కౌన్సిల్ నిర్దేశించిన నియమం బలమైన సూత్రం మీద ఆధారపడి ఉంది మరియు మా అభిప్రాయం ప్రకారం ప్రత్యేక అప్పీల్‌కు అనుమతి అడిగినప్పుడు ప్రాథమిక దశలో కోరడానికి చేసిన తగిన అంశాలను మాత్రమే , అప్పీల్ తుది విచారణలో అభ్యర్థించవచ్చు , మరియు ఒకే సందర్భంలో రెండు వేర్వేరు దశల్లో వేర్వేరు ప్రమాణాలను అనుసరించడం తర్కరహితమైనది.

క్రిమినల్ కేసుల్లో ప్రత్యేక అప్పీల్ స్వీకరించడానికి ప్రత్యేక అనుమతిని మంజూరు చేయడానికి ఈ కోర్టు అధికారాలకు సంబంధించి కొన్ని సాధారణ పరిశీలనలు చేయాల్సిన అవసరం కూడా కనిపిస్తోంది. సర్వోన్నత న్యాయస్థానం యొక్క అప్పీలేట్ అధికార పరిధికి సంబంధించిన రాజ్యాంగంలోని సంబంధిత అధికరణలు 132 నుండి 136 వరకు ఉన్నాయి. అధికరణ 132 సివిల్ మరియు క్రిమినల్ కేసులకు వర్తిస్తుంది మరియు దాని కింద ఏదైనా తీర్పు , డిక్రీ........హైకోర్టు యొక్క తుది ఉత్తరువుల నుండి సర్వోత్తమ న్యాయస్థానానికి అప్పీల్ ఉంటుంది అదియునూ ఆ హైకోర్టు సదరు కేసులో చట్టం యొక్క ముఖ్యమైన ప్రశ్నలు రా జ్యాంగానికి భా ష్యంకు సంబం ధించినవి మిళితమై వున్నవని ధృవపరిచినపుడు. ఆర్టికల్ 133 ప్రకారం సివిల్ విషయాలలో మాత్రమే ఈ కోర్టు అప్పీల్ అధికార పరిధితో వ్యవహరిస్తుంది , ఇదే సివిల్ ప్రొసీజర్ కోడ్, 1908లోని సెక్షన్లు 109 మరియు 110 కూడా రూపొందించబడింది. ఆర్టికల్ 134 ప్రకారం కొన్ని పరిమిత రకములైన కేసులలో మాత్రమే సర్వోత్తమ న్యాయస్థానంను క్రిమినల్ అప్పీల్

కోర్టుగా వ్యవహరిస్తుంది మరియు అందులో పొందుపరచిన కేసులు తప్ప , అప్పీలు చేయడం అనేది వ్యవహారిక హక్కుగా పరిగణింపరాదని అంతరార్ధము ఇమిడి వున్నది . ఆర్టికల్ 135 ప్రకారం, ఆ విషయానికి సంబంధించి అధికార పరిధి మరియు అధికారాలను ఫెడరల్ కోర్ట్ తక్షణమే ఉపయోగించగలిగితే, కేవలం ఆర్టికల్ 133 లేదా 134 యొక్క నిబంధనలు వర్తించని ఏ విషయానికి సంబంధించి అయినా సర్వోత్తమ న్యాయస్థానంనకు అధికార పరిధి మరియు అధికారాలు ఉంటాయి. మాకు సంబంధించినది, చివరిది అయిన ఆర్టికల్ 136 ఇలా లిఖించబడినది:-

"136. (1) ఈ అధ్యాయంలో ఏదైనా ఉన్నప్పటికీ , సర్వోత్తమ న్యాయస్థానంను తన విచక్షణతో, భారతదేశ భూభాగంలోని ఏదైనా కోర్టు లేదా ట్రిబ్యునల్ ఆమోదించిన లేదా చేసిన ఏదైనా కారణం లేదా విషయంలో ఏదైనా తీర్పు , డిక్రీ, నిర్ణయం, శిక్ష లేదా ఆర్డర్ నుండి అప్పీల్ చేయడానికి ప్రత్యేక అనుమతిని మంజూరు చేయవచ్చు,

(2)...................

ఈ ఆర్టికల్‌కు సంబంధించి ముందుగా గమనించాల్సిన అంశాలు ఏమిటంటే , ఇది చాలా సాధారణమైనది మరియు కేవలం క్రిమినల్ కేసులకే పరిమితం కాదు, అందులో ఉద్భవించే "ఏదేని తీర్పు, డిక్రీ, శిక్ష లేదా ఆర్డర్ నుండి అప్పీల్" అనే పదాల నుండి స్పష్టంగా తెలుస్తుంది. స్పష్టంగా విస్తృత శ్రేణి విషయాలకు వర్తిస్తుంది ; రెండవది, ఈ ఆర్టికల్‌లో ఉపయోగించిన పదాలు "ఏదైనా కారణం లేదా విషయం" అని వుండగా, అధికరణలు 132 నుండి 134 వరకు ఉపయోగించినవి "సివిల్, క్రిమినల్ లేదా ఇతర ప్రొసీడింగ్" మరియు మూడవది , ఆర్టికల్స్ 132 నుండి 134 వరకు ప్రస్తావించబడింది హైకోర్టుల నుండి అప్పీల్‌లు, ఈ అధికరణ క్రింద, భారత భూభాగంలోని ఏదైనా కోర్టు లేదా ట్రిబ్యునల్ నుండి అప్పీల్ ఉంటుంది అని ప్రస్తావించబడినది.

అధి కరణ 136 ని ముందు అధికరణతో జాగ్రత్తగా పరిశీలించినప్పుడు , ఈ న్యాయ స్థానానికి గల విస్తృత విచక్షణాధికారాన్ని చాలా తక్కువగానూ కడు జాగ్రత్త గాను మరియు అసాధారణమైన సందర్భాలలో ఉపయోగించాలని స్పష్టంగా గోచరిస్తుంది, మరియు వీలైనంత వరకు ఈ ఆర్టికల్ కింద ఈ కోర్టు ముందు రాగల విస్తృత విషయాలలో ప్రత్యేక అనుమతి మంజూరు చేయడంలో ఏకరీతి ప్రమాణాన్ని

అనుసరించాలి. ఈ అధికరణ రీత్యా , మేము సివిల్ కేసులలో , క్రిమినల్ కేసులలో , ఆదాయపు పన్ను కేసులలో, వివిధ ట్రిబ్యునల్‌ల ముందు వచ్చే కేసులలో మరియు అనేక ఇతర కేసులలో ప్రత్యేక అనుమతిని మంజూరు చేయవచ్చు. మా అభిప్రాయం ప్రకారం ఏకరీతి ప్రమాణం ఏమిటంటే , ప్రత్యేక పరిస్థితులు ఉన్నట్లు చూపబడిన సందర్భాలలో మాత్రమే అప్పీల్ చేయడానికి ఈ కోర్టు ప్రత్యేక అనుమతిని మంజూరు చేయాలి. ప్రివీ కౌన్సిల్ క్రిమినల్ కేసులలో ప్రత్యేక అనుమతి మంజూరు కోసం ఎప్పటికప్పుడు కొన్ని సూత్రాలను నిర్దేశించడానికి ప్రయత్నించింది , వీటిని కపిల్డియో v. ది కింగ్ లో ఫెడరల్ కోర్టు సమీక్షించింది. కొన్ని సార్లు ప్రివీ కౌన్సిల్ పరిగణనలోకి తీసుకున్న రాజ్యాంగపరమైన మరియు పరిపాలనాపరమైన కారణాలు మేము బేరీజు వేసి ఖచ్చితత్వముతో అనుసరించాల్సిన ఆవశ్యకత లేనప్పటికీ, చాలా కేసులలో అందు ఈయబడిన కొన్ని సిద్ధాంతములు ఈ న్యాయస్థానము ప్రత్యేక అనుమతి మంజూరుకు విచక్షణను ఉపయోగ పరుచుటలో గట్టి ఆ ధారం కాగలదు. సా ధారణంగా చెప్పవలెనన్న సర్వోత్తమ న్యాయస్థానానికి ప్రత్యేక అప్పీల్ చేయడానికి అసా ధారణ మరియు ప్రత్యేక పరిస్థితులు వుండి గణనీయయిన మరియు తీవ్ర అన్యాయం జరిగిన దని, సదరు అప్పీలుకు రాబడిన కేసులో పునః సమీక్ష అవసరం ఉందనే బలీయమైన కారణాలు వున్నప్పుడు గాని ప్రత్యేక అనుమతి ఇవ్వదు. అయితే ప్రస్తుత కేసు మా అభిప్రాయం ప్రకారం , ఈ షరతులలో దేనినీ నెరవేర్చలేదు కాబట్టి , మేము హైకోర్టు యొక్క నిర్ణయముతో జోక్యం చేసుకోలేము కనుక తప్పనిసరిగా అప్పీల్‌ను తిరస్కరించాలి.

అప్పీల్ కొట్టివేయబడింది.

అప్పీలుదారు ఏజెంట్: ఎస్.పి. వర్మ.

రెస్పాండెంటు కి ఏజెంట్: పి.ఎ. మెహతా.